నిరుద్యోగ యువతకు అండగా..

-8లో

స్కిల్ హబ్ శిక్షణ..ఉపాధి అకాశాలు

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 28, అక్టోబరు 2024 | 8 పేజీలు

జిల్లాను అభివృద్ధి చేస్తాం

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప ఎయిర్ పోర్టులో కడప - హైదరాబాద్ ఇండిగో కనెక్టింగ్ విమాన సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్, చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాదిగా కడప - హైదరాబాద్ విమాన సర్వీసులు లేవని తెలిపారు. ఎన్నో సార్లు లేఖలు రాసిన ప్రయోజనం లేదని చెప్పారు. టీడీపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ సర్వీసులు పునరుద్ధరించారని పేర్కొన్నారు. హైదరాబాద్ కనెక్ట్ విటీ ద్వారా దేశంలో అన్ని చోట్లకు వెళ్లే సదుపాయం కలుగుతోందని తెలిపారు. కేంద్ర విమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కడప నుంచి దూర ప్రాంతాలకు కూడా త్వరలో కానెక్టివిటీ పెంచుతామని చెప్పారు. అలానే రైల్వే శాఖలో అభివృద్ధి చర్యలు

-3లో

క్రీడలతో మానసిక ఉల్లాసం

- రాయచోటి పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- పలు కార్యక్రమాల్లో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ తాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూల్, రాయచోటి నందు 68 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా, అండర్ 17 బాల, బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27, 28, 29 మూడు రోజులు పాటు జరిగే కబడ్డీ పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి పట్టణంలో అన్ని కార్యక్రమాలకు వేదికగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు జరిగే కబడి పోటీలలో 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనంతరం 13 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల గౌరవ వందనం మంత్రి స్వీకరించి, తదనంతరం కబడ్డీ క్రీడాకారులను

-5లో

చెరలో చెన్నారాస్‌పల్లె చెరువు !

-ఆక్రమణలో వంద ఎకరాలు-ఫిర్యాదు చేసినా స్పందించని యంత్రాంగం

- కబ్జా నుంచి కాపాడాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామ సర్వే నెంబర్ 748లో 130 ఎకరాల విస్తీర్ణంలో చెన్నారాస్‌పల్లె చెరువు ఉంది. ఇందులో సుమారు వంద ఎకరాల మేర కమలాపురం, వీరపు నాయునిపల్లె మండలాల పరిధిలోని తురకపల్లె, తలపనూరు గ్రామాలకు చెందిన పలువురు ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. దశాబ్దాలుగా ఈ చెరువును ఎక్కడికక్కడ కబ్జా చేశారు. ఫిర్యాదులు చేసినా రెవెన్యూ, జలవనరుల శాఖలు పట్టించుకోవడం లేదు. హైదరాబాద్‌లో ఆక్రమణ లపై చర్యలు చేపడుతున్న తరహాలోనే ఇక్కడ కూడా ఆక్రమణలపై కొరడా ఝుళిపించాలని విన్నవిస్తున్నప్పటికీ పట్టించు కునేవారు కరువ య్యారు. చెరువును సంరక్షిస్తేనే భూగర్భజలాలు పెరగడంతో పాటు వన్య ప్రాణులు తాగేందుకు గుక్కెడు నీరు లభిస్తాయని పలువురు చెబుతున్నా రు. సంబంధిత అధికారులు చెరువును సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆక్ర మణల నుంచి విముక్తి కల్పించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని పలువురు హెచ్చరి స్తున్నారు. పూర్వం చెరువుగా ఉన్న ఈ విలువైన భూమిని ప్రభుత్వ యంత్రాంగం పరిరక్షించకపోవడం దురదృష్టకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చెరువుల ద్వారా సమీప వ్యవసాయ భూములకు, గ్రామాలలోని బోరు బావుల్లో నీటి మట్టం పెరిగే అవకాశాలు ఉండేవి. ఇలాంటి ఆలోచనతోనే పూర్వీకులు చెరువులను తవ్వించారు. అయితే నేటి కాలపు స్వార్థపరులు విలువైన భూములపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతుండడం గమనార్హం. అక్రమార్కులు చెరువును చెరపడుతున్న ప్పటికీ సంబంధిత ప్రభుత్వ శాఖలు చోద్యం చూస్తుండడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా చెన్నారాస్‌పల్లె చెరువును కబ్జాదారుల నుండి కాపాడుతారని ఆశిద్దాం.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

సభ్యత్వ నమోదులో రాజంపేటను ప్రథమ స్థానంలో నిలపాలి : సుగవాసి

విశాలాంధ్ర -రాజంపేట: సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుంది. అదే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారు. అందులో భాగంగానే ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోద కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ టిడిపి నేతలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఆదివారం రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం

-3లో

సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి

విశాలాంధ్ర– గాలివీడు: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం గోపన పల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటరమణా రెడ్డి కృష్ణారెడ్డిల మనువని కేశఖండన కార్యక్రమానికి హాజరై బాలుని ఆశీర్వదించారు. లక్ష్మి ప్రసాద్ రెడ్డికి మేళతాళాలు భాజా బజంత్రీలు తో ఘన స్వాగతం పలికి శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక చొరవ చూపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను పూర్తి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ పార్థసారథి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మ య్య, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్,ఈశ్వర్ రెడ్డి,మహమ్మద్ రఫీ,భద్రప్ప నాయుడు,టిడిపి నాయకులు కోటి రెడ్డి,మురళీ నాయు డు, వెంకట చలపతి నాయుడు, వీరా రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నాగేశ్వర రావు,మిట్టే నాయక్ ,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలచేది టిడిపినే

విశాలాంధ్ర - రామాపురం : కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం అని మండల తెలుగుదేశం నాయకుడు గాలివీడు సురేందర్ రెడ్డి క్లస్టర్ ఇన్చార్జి రామకృష్ణ గౌడ్ అన్నారు రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకుమండలంలోని చిల్లూరు పంచాయతీలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందితే 2 సంవత్సరాలు ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు టిడిపి కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా నిలిచి నిలుస్తుందని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఉపాధి విద్య వైద్యం పార్టీ సాయం అందిస్తున్నారు దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు కల్పించని వసతులు టిడిపి కల్పిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ ఐటీడీపీ ఛాంపియన్ మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి చిట్లూరుగ్రామ నాయకులు చెన్న కృష్ణారెడ్డి దేవ రెడ్డి గణేష్ ధన ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

3న మానవతా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రంలోని మెయిన్ తెలుగు ప్రాథమిక ప్రభుత్వ పాఠశా లలో ఆదివారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నవంబర్ మూడో తేదీన నిర్వహించనున్నట్లు మానవతా సమస్త సభ్యులు తీర్మానించారు.ఈ సందర్భంగా మానవతా చైర్మన్ మిన్నంరెడ్డి గంగిరెడ్డి మాట్లాడుతూ మానవతా సమస్త ద్వారా మండల వ్యాప్తంగా ఉన్న నిరుపేద ప్రజలే లక్ష్యంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఎంతో అనుభవం కలిగిన ఆర్థో (ఎముకల) వైద్య నిపుణులు, జనరల్ వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులకు మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని తిరుపతి బర్డ్ హాస్పిటల్ కి పంపి ఉచిత వైద్యాన్ని అందిస్తామన్నారు. అనంతరం మానవతా సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికీ సమస్త స్వచ్ఛందంగా 400 సభ్యత్వాలను ఈ ఏడాది పూర్తి చేసుకున్నామని ఆ సభ్యత్వ నుండి వచ్చిన నగదును బ్యాంకులో జమ చేసి మానవత సమస్త తరఫున మంచి సేవా కార్యక్రమాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హరి కుమార్ వీంద్రనాథ్ రెడ్డి,మెహబూబ్ భాష,నాగరాజు, రామకృష్ణారెడ్డి,సూరి,మధు,చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య ఈశ్వరరెడ్డికి కవి సంధ్య ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వర రెడ్డి "కవి సంధ్య ప్రతిభా పురస్కారం" అందుకున్నారు. ఆదివారం యానాంలోని గీతా భవన్ లో జరిగిన కవి సంధ్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ సభలో పురస్కార ప్రదానోత్సవం జరిగింది. గేయ సాహిత్య విభాగంలో ఈశ్వర రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కా రాన్ని ఇస్తున్నట్టు ప్రకటిం చారు. అనేక సామాజిక సందర్భాలకు ఈయన గేయాలను అందించారు. ఆత్మహత్యలకు పాల్పడకూడ దని, పొగాకు మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, బట్టీ చదువులు విద్యార్థుల మానసిక వికా సానికి దోహదం చేయవని, మహిళలు చైతన్యంతో ముందుకు సాగాలని, రాయలసీమ రైతుల వలస బతుకులను ప్రపంచానికి తెలియజేసే విధంగా వచ్చిన గేయాలు బహుళ ప్రచారం పొందాయి. "మనసు పాట" గేయ సంపుటిలోని దేశభక్తి గీతాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం 12 వ తరగతికి పాఠ్యాంగా ఎంపిక అయ్యింది. కడప ద్విశతాబ్ది ఉత్సవాలు, ప్రపంచ తెలుగు మహాసభలు, శ్రీకృష్ణ దేవరాయ పంచ శతాబ్ది పట్టాభిషేక ఉత్సవాలు, గండికోట ఉత్సవాలు, మొదలైన ప్రభుత్వ కార్యక్ర మాలకు ప్రచార,నృత్య గీతాలు రాశారు.ప్రఖ్యాత కవి డాక్టర్ శిఖామణి, పాండిచ్చేరి పూర్వ మంత్రి అల్లాడి కృష్ణారావు,కవి రచయిత పూర్వ ఐఏఎస్ అధికారి వాడ్రేవు చిన వీరభద్రుడు, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు దీర్ఘాసి విజయభాస్కర్, కవి సంధ్య సంపాదకులు వరుగు భాస్కర్ రెడ్డి, డా. గూటం స్వామి తదితరులు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే...

రోడ్డంతా బురదమయం -అవస్థ పడుతున్న మల్లెపల్లె గ్రామస్తులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండ లం మల్లెపల్లె గ్రామపంచా యతీ లోని చెంచయ్య గారి పల్లె నుండి మల్లేపల్లె ఎస్సీ కాలనీ రోడ్డంతా జలమయం గా మారుతోంది. చినుకు పడితే చిత్తడి చిత్తడే. రోడ్డంతా బురదమయం కావడంతో పల్లె ప్రజలు అవస్థలు పడుతున్నారు. మల్లేపల్లెకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి వర్షపు నీరు నిలిచి చాలా దారుణంగా తయారైంది. మల్లె పల్లె మెయిల్ రోడ్డు నందు శంకుస్థాపన చేసి దాదాపు సంవత్సరం తర్వాత ఉన్న రోడ్డును తొలగించి కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా అరడుగు మేర గ్రావెల్ తోలి తర్వాత పట్టించుకున్న దాఖలు అయితే లేవు. ఈ రహదారి వెంబటి నడవాలంటే ప్రజలు ఎక్కడ కింద పడిపోతామో అని భయపడుతూ బిక్కుబిక్కుమంటూ నడుచుకుంటూ వెళుతున్నారు. అలాగే పిల్లలను స్కూలుకు పంపించాలంటే తల్లిదండ్రులు ఎక్కడ వారికి దెబ్బలు తగులుతాయోనని భయభ్రాంతులకు గురవుతున్నా రు. పసిపిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధాప్యంలో ఉన్న పెద్దవాళ్లు పక్క నున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలంటే జంకుతున్నారు. ఈ దారి వెంట నడవాలంటే భయపడిపోతున్నారు. దాదాపు ఈ రెండు గ్రామాల్లో సుమారు 200మంది పిల్లలు నిత్యం పాఠశాలలు, కళాశాలకు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి అయితే ఉంది. కనుక అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా మండల అధికారులను కోరుతున్నారు. లేని పక్షంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసేదానికైనా సిద్ధంగా ఉన్నారు. కనుక దయవుంచి ఈ సమస్యను త్వరగతిన పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. గ్రామ ప్రజలు, స్కూల్ పిల్లలు, స్కూటర్లు, ఆటోలు, స్కూల్ బస్సులు వెళ్ళుటకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిం దిగా జిల్లా మండల అధికారులను ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకోవాలని పల్లె జనం కోరుతున్నారు.

విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేం ద్ర పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురు కుల పాఠశాల న్యూ గురుకుల పాఠశాలలో శనివా రం రాత్రి కడప అన్నమయ్య జిల్లా ల గురుకుల పాఠ శాల అధికారి బ్రహ్మయ్య ఆకస్మిక తనిఖీలను చేపట్టా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూను విద్యార్థులకు అందించాలనే ప్రభు త్వం ఒక లక్ష్యం అని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల అధికారుల ఆదేశాలతో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్ ఉత్తరాల మేరకు అన్ని గురుకుల పాఠశాలలో విద్యా ర్థులకు రుచికరమైన భోజనము పాఠశాల గదులు శు భ్రత మరుగుదొడ్డు స్నానపు గదులు పాఠశాల సుం దరంగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే పాఠశాలలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అపరశుభ్రం గా స్నానపు గదులు మరుగు దొడ్లు భోజనం శాల ఈగలతో అపరిశుభ్రంగా ఉందని శు భ్రతను పాటించే విధంగా అధికారులు చూసుకోవాలని మళ్లీ ఇలాంటి అపరిశుభ్రమ ఉంటే చర్యలు తీసుకుంటానని పిల్లలు నాణ్యమైన రుచికర మైన భోజనాలు అందించా లని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ హరి సిబ్బందితో వేర్వేరుగా మాట్లాడి విద్యార్థుల కు వసతులు మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని మళ్లీ ఇలాంటి పునరావృతం కావద్దన్నారు. భోజనం లో కొంత విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తమ దృష్టికి వచ్చిందని అక్కడ వంట సిబ్బంది కొంత నాణ్యతను పాటించి మంచి భోజనం అందించాలని వారికి కూడా సూచించడం జరిగిందని వారు తెలిపారు.

జిల్లాలో 333 దుకాణాలకు అనుమతులిచ్చాం: డిఎఫ్ఓ

విశాలాంధ్ర– మదనపల్లె : అన్న మయ్య జిల్లాలో 333 తాత్కాలిక దుకా ణాల ఏర్పా టు కు అనుమతులి చ్చామని అన్నమ య్య జిల్లా అగ్ని మాపక అధికారి అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం మదనపల్లె ఫైర్ స్టేషన్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీ లించి, సిబ్బందికి తగు సలహాలు, సూచన లు చేశారు. దీపావళి సందర్భంగా ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండా లని, బాణాసంచ కాల్చేటప్పుడు చిన్న పిల్లలు, పెద్దలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్, బీటీ కాలేజ్ గ్రౌండ్, వేంపల్లి, కదిరి రోడ్డు లోని మసీదు కాంప్లెక్స్ మైదానం లలో షాపులు ఏర్పాటు చేస్తున్న స్థలాలను పరిశీలించారు. వ్యాపారస్తులకు తగు సూచ నలు తెలియజేశారు. టపాసులకు పకడ్బం దీగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట మదనపల్లె అగ్నిమాపక అధికారి శివప్ప సిబ్బంది పాల్గొన్నారు.

చరిత్ర మిగిలిన లోకేష్ యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ గత వైసిపి అరాచక పాలనలో అనేక ఒడు దుడుకుల మధ్య 226 కిలోమీటర్లు 3132 కిలోమీటర్లు చేపట్టిన యువగళం పాదయాత్ర తెలుగుదేశం పార్టీకి చిరస్థాయిగా నిలిచిపోయిందని టిడిపి అన్న మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు పులేల రమేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యా లయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ 2019 లో మంగళ గిరిలో నారా లోకేష్ ఓటమి తర్వాత లోకేష్ లో సంచలనాత్మకమైన మార్పులు వచ్చాయ న్నారు. మంగళగిరి లోనే నిలబడి గెలవాలన్న పట్టు వదలని విక్రమార్కుడులా పౌరుషంతో 2024 లో ఎన్నికలలో పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి సత్తా చాటుకున్నారన్నారు. టిడిపి కార్యకర్త లలో, నాయకులలో మనోభావాలు దెబ్బతిన కుండా ఆత్మవిశ్వాసాన్ని నింపారని కొనియా డారు. తండ్రి చంద్రబాబునాయుడు అక్రమ కేసుల తో జైల్లో ఉన్నప్పుడు ఆత్మవిశ్వాసం దెబ్బ తిన కుండా కోర్టు చుట్టూ తిరుగుతూ కార్యకర్తల ను ధైర్యపరుస్తూ తన కుటుంబీకుల ను ఓదా ర్చుతూ లోకేష్ ఎదుర్కొన్న కష్టాలు జీవితంలో మరవలేమ న్నారు. తండ్రిని మించిన తన యుడు అని నారా లోకేష్ నిరూ పించుకున్నా రన్నారు. అందరికీ సాధ్యం కాద న్నారు. కార్యకర్తలు, నాయకులు మహిళలు నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో టిడిపి సీనియర్ నాయకులు ధనంజయ రాజు, పందేటి వెంకటరామరాజు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఓబిలి చంద్రమౌళి, రామచంద్రయ్య పాల్గొన్నారు.



'మానవత' సేవలు ప్రశంసనీయం: డా.శ్రీనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం స్థానిక యూనిట్ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షతన ఆదివారం గౌతమ్‌స్కూల్ ప్రాంగణంలో జరిగింది. పలు అంశాలపై చర్చించారు. నవంబర్ మాసంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించాలని తీర్మానించారు. సభ్యత్వ నమోదు పుస్తకాలను ట్రెజరర్‌కు అప్పగించాలని నిర్ణయించారు. ముఖ్యఅతిథిగా అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డా.శ్రీనాథ్‌రెడ్డి హాజరయ్యారు. మానవత సేవా కార్యక్రమాలపై శ్రీనాథ్‌రెడ్డి ప్రశంసలు గుప్పించారు. భగవంతుని సహకారం తప్పక లభిస్తుందని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ రిక్షాలాగి జీవనం సాగిస్తున్న బాబుకు సంస్థ పక్షాన రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మునిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, గొర్రె ఓబయ్య, మహేశ్వర్‌రెడ్డి, టీచర్ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని మనుస్థాపంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -బి.కొత్తకోట: నగర పంచాయతీ పరిధిలోని బాలసాని పల్లెలో కాపురం ఉండు పుంగనూరుకు చెందిన రాంబాబు శనివారం రాత్రి గట్టు పంచాయతీ తరుగోడు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. బి కొత్తకోట సిఐ రాజారెడ్డి కథనం మేరకు పుంగనూరుకు చెందిన రాంబాబు బి కొత్తకోట మండలం బాసాని పల్లికి చెందిన స్పందనతో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో రాంబాబు కూడా సంవత్సరం నుండి బాసానిపల్లిలో నివాసం ఉన్నారు. ఈ క్రమంలోస్పందన వేరే వాళ్ళతో వివాహేతర సంబంధం పెట్టుకొని కాపురానికి రాకుండా పోవడంతో రాంబాబు మనస్తర్ధచెంది తరిగోడు వద్ద ఒక చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందారన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలు పరిశీలించి విచారించగా విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొల్లావారిపల్లి గ్రామపంచాయతీలోని మేక వారి పల్లెలో మండల అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు ఆధ్వర్యంలో అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో మన రాజంపేట నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేస్తుందన్నారు. అలాగే వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. మన కుటుంబాల కోసం మన సీఎం ఆలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచి మన పాలిట దేవుడయ్యారు అన్నారు. అంతకుమునుపు సుగవాసి బాలసుబ్రమణ్యం కు గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ, లక్ష్మీనారాయణ ఘనంగా స్వాగతం తన కార్యాలయంలో ఘనంగా శాలవాతో సన్మానించారు. పలికి ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, నాగ సుధాకర్ రెడ్డి, నాగినేని నాగేశ్వర్ నాయుడు, సంజీవరావు, లక్ష్మీనారాయణ, మేకవారిపల్లి గ్రామప్రజలు, మహిళలు తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

.. అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి) తీసుకున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 120 రోజులు దాటిందని తెలిపారు. విద్యుత్ చార్జీల పెంపు పై మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మంత్రి గత ప్రభుత్వ తప్పిదాల చార్జీల పెంపు యూనిట్ 5 నుంచి 7 రూపాయలకు కొనడం వల్లే ఈ భారం పడుతుందని చెప్పారు. అనుభవజ్ఞుడైన చంద్ర బాబుకు ప్రజలకు ఏం చేయాలో తెలుసన్నారు. ప్రజలపై కూటమి ప్రభుత్వం ఏ భారం వేయదని చెప్పారు. ఢిల్లీకి కూడా విమాన సర్వీసులు నడిపేందుకు కేంద్ర మంత్రులతో మాట్లాడతామని పేర్కొన్నారు.

భారత్‌ను విశ్వగురువుగా చేస్తున్నాం

విశాలాంధ్ర-చెన్నూరు : భారత్‌ను విశ్వగురువుగా చేసుకునేందుకు ప్రతి ఇంట కులమత బేధాలకు అతీతంగా సమాన భావాలతో ముందుకు తరలిరావాలని అలాంటప్పుడే ప్రపంచంలో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రాంతీయ కార్యవాహ తులసీ సూర్యప్రకాశ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందో సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా చెన్నూరులో ఆదివారం సాయంత్రం స్వయం సేవకులతో చెన్నూరు పట్టణం లో పద సంచలన్ నిర్వహించారు. చెన్నూరు పుర వీధుల గుండా వందలాది మంది స్వయం సేవకులు భారత్ మాతాకీ జై అంటూ ఘన వేషంతో పద సంచలనం చేశారు. అనంతరం స్థానిక రామాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాంతీయ కార్యవాహ మాట్లాడుతూ అఖండ భారతంగా నాడు వెలిగిన భారత్ నేడు విశ్వగురువుగా ప్రపంచానికే ఆదర్శంగా నిలువబోతోందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుత భావనతో అడుగులు వేయాలని వాటి ఫలితాలు కూడా త్వరలో అందుతా యన్నారు. వసుదైక కుటుంబంగా అందరం కులమత భాషా బేధాలకు అతీతంగా నడుచుకోవాలన్నారు. కేవలం నాది మేము అన్న స్వార్థాన్ని విడనాడాలని మనం మనది అన్న భావనతో నడుచుకోవాలన్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణలో బాధ్యతగా తీసుకోవాలన్నారు. నేడు సకల రోగాలకు వాతావరణ కాలుష్యానికి ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత త్వరగా నిర్మూలిం చుకోవాలన్నా రు. కేవలం యూజ్ అండ్ త్రో అన్న విధంగా వస్తువులు ఒక్కమారే వాడకుండా నిరంతరం ఉపయో గపడే వాటిని వాడుక ఎనేందుకు తీసుకోవాల న్నా రు. ఆలయాలలో ఆగమ శాస్త్ర విధంగా పూజలు జరగాలని అదే సమయంలో ప్రతి భారతీయుడు దేశం గర్వించదగ్గ విధంగా పనులు కార్యాచరణ ఎలా ఉందో ఎలా నడుచు కుంటున్నామో మననం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఇదే వందేళ్ల స్వయం సేవ సంఘ్ అర్థమన్నారు. 1925లో విజయదశమి నాడు ప్రారంభించిన ఈ ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలకు వేదిక అయిందని దేశవ్యాప్తంగా నేడు పద సంచలన్ కార్యక్రమం ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకుంటున్నా మని ఇది మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్య క్రమంలో చెన్నూరు మండల ఆర్ఎస్ఎస్ కార్యవాహ సుబ్రమణ్యం, ముఖ్య అతిథి పారిశ్రామికవేత్త గాజులపల్లె జగన్‌మోహన్ రెడ్డితో పాటు చెన్నూరుకు చెందిన పూర్వపు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో పాటు వల్లూరు, కమలాపురం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కౌన్సిలర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డు, సున్నం బట్టి ప్రాంతాల్లో కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష ఆదివారం నాడు పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ పూడికలు తీయించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇక్కడి సమస్యలను వివరించారు. ఈ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష తెలిపారు.

ఏఐటీయూసీ 105 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజంపేట: కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా గత కొన్ని సంవత్సరాల నుండి అలు పెరగని పోరాటాలు చేస్తున్న ఏఐటీయూసీ 105వ ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఈనెల 31వ తేదీన రాజం పేటలో ఘనంగా నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలిచంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన అన్న నిర్మాణ కార్మికులకు నాలుగు నెలలుగా ఇసుక లేక, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు నాలుగు నెలలుగా ఉపాధి కోల్పోయారు అన్నారు. ఇటీవల నాలుగు రోజుల కింద ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో భవన నిర్మాణకులకు ఉపాధి కూడా ఇటీవలే జీవనోపాది దొరుకుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు కూడా ఇలాగే ఉచిత ఇసుక విధానాన్ని మాఫీ యా బారిన పడకుండా అలాగే రాష్ట్రాల సరిహద్దులు దాటకుండా నిరంతరం ప్రభుత్వ అధికారులచే పరివేక్షణ కూడా వేగవంతం చేస్తే కార్మికులకు చాలా మంచి జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల సందర్భముగా హామి ఇచ్చిన భవన నిర్మాణ సంక్షేమ చట్టని కూడా అమలు చేస్తే కార్మికులకు వరం లాంటిదని తెలిపారు. నిరంతరం ప్రమాదాల భారిన పడుతున్న భవన కార్మికులకు అనేక రాయితీలు కలిపిస్తే ఎంతో మేలు జరుగుతుందని, త్వరగా ఈ చట్టాన్ని అమలుచేయాల న్నారు. ఈ నెల 31వ తేదిన ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా ఎంతో ఘనంగా జరుపుకోవాలని పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని గాలి చంద్రయ్య తెలి పారు. అలాగే ఈ కార్యక్రమం రాజంపేట సర్కులర్ ఇన్స్పెక్టర్ ఎల్లమ రాజు చేతులమీదుగా జండా ఆవిష్కరం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ టౌన్ సెక్రెటరీ సికిందర్, నరసింహా, సుబ్రమణ్యం, నన్నే సాహెబ్, జయరాం, నాగభూషణం, గోవింద్, మేకల రంగన్న, తిప్పన్న, కషిం, కృష్ణ, భూనిపోటి రమణ తెలిపారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - అట్లూరు : మండలం పరిధి లోని గ్రామాల్లో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయించ నున్న వ్యాపారులు తప్పని సరిగా అనుమతులు పొందాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపా రు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీ గ్రామాల్లో పోలీస్ వారి నిబంధ నల ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉందన్నారు. అనుమతులు పొంద ుకుండా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముంపు ప్రాంతాలను చుట్టుముడుతున్న సోమశిల వెనుక జలాలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని ముం పు గ్రామాలను ఆదివారం సోమశిల వెనుక జలాలు చుట్టుముట్టాయి. ముంపు గ్రామాలైన తప్పెటవారి పల్లె, పెన్నాపేరూరు, గంగ పేరూరు, చిన్న కొత్తపల్లి, ఇబ్రహీంపేట తదితర గ్రామాల చుట్టూ సోమశిల జలాలుచుట్టు ముట్టాయి. పొలాలు నీట మునిగాయి. సోమశిలలో నీటి ప్రవాహం పెరిగితే గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారు.

వైన్ షాపులను కట్టడి చేయడంలో ఎక్సైజ్ సీఐ విఫలం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని ప్రతి వైన్ షాపు ప్రతిరోజు ఉదయం 5నుంచి 6గంటల లోపల ఓపెన్ చేస్తూ ఉన్నాయని, అదే సమయంలో ప్రతి వైన్ షాప్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా పర్మిట్ రూముల మాదిరి ఏర్పాటుచేసుకొని విక్రయాలు జరుగుతున్నా కూడ ఎక్సైజ్ సీఐ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి, ఎమ్మార్పీఎస్(బ్రహ్మయ్య మాదిగ వర్గం) జిల్లా ఇంచార్జ్ గద్దం నరసింహులు మాదిగలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు చుట్టు ప్రక్కల గ్రామాలు మరియు రాజుపాళెం మండలాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అనాధికారంగా ఏర్పాటుచేసుకొని మద్యం తాపిస్తూ ఉన్నారని, కొన్ని ఏరియాల్లో బెల్ట్ షాపులు పెట్టుకున్న వ్యక్తులు, ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లుగా మాట్లాడుతూ ఉన్నారని కానీ ఇందులో ఎక్సైజ్ సీఐకు తెలిపే వ్యాపారాలు చేస్తున్నామని చెబుతున్నారని, ఈ విశయాలన్ని పరిగణలోకి తీసుకొని ఎక్సైజ్ సీఐ తక్షణం వైన్ షాపుల మీద బెల్టు షాపుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విశయంలో తక్షణం ఎక్సైజ్ సీఐ చర్యలు తీసుకోకపోతే, రాబోయే బుధవారం నాడు కడప జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయం ముందట మరియు కలెక్టర్ కార్యాలయం ముందర జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విధ్యార్థి, యువజన ప్రజాసంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రజలపై భారం మోపితే ఉద్యమాలను ఉధృతం చేస్తాం : సీపీఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : పేద, బడుగు బలహీన వర్గాలపైన ధరల భారం మోపితే ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆదివారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎం గంగాధర్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ల తదితర వాటి ధరలు పెంచి పేద ప్రజలపై మోయలేని భారం మోపడం వలన వైసిపికి ప్రతి పక్ష హోదా కూడా లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం ధరలను అదుపు చేయకుండా పెంచితే వైసిపి గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ప్రజలపై విద్యుత్ భారం మోపడానికి సిద్ధమౌతున్న విషయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.2022-23 సంవత్సరంలోని విద్యుత్ కొనుగోలు భారాన్ని వచ్చే నెల నుంచి వసూలు చేసేలా డిస్కం లకు ఇఆర్సీ అనుమతి ఇచ్చిందన్నారు.రూ 6072.86 కోట్ల రూపాయలు ప్రజలే భరించాల్సి ఉండగా యూనిట్ కు రూ 1.21 చొప్పున 15 నెలల పాటు వసూలు చేయడానికి సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.2019-20, 21 సంవత్సరాలకు ఇంధన సర్దుబాటు కింద రూ 1.05 చెల్లించిన ప్రజలు తాజా భారంతో కలిపి అదనంగా యూనిట్ కు రూ 2.26 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,సహాయ కార్యదర్శులు తుమ్మల కృష్ణచైతన్య, కార్యవర్గ సభ్యులు పోకూరు మురళి,నంద్యాల సరోజమ్మ,వంకర సుబ్రమణ్యం, దార్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మెన్ వీ.ఎస్ ముక్తియార్ స్వగృహంలో టీడీపీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వీఎస్ ముక్తియార్, జనసేన పార్టీ జిలానీలతో పాటు పెద్దఎత్తున సభ్యత్వం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడే కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్క రించేందుకు ఈనెల 28న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - మైదుకూరు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మరియు రైతు సంఘం నాయకులు మైదుకూరు పట్టణ పరిధిలోని నేషనల్ హైవే 40 నందు ఉల్లి రైతులను కలవడం జరిగింది. రైతులు ఉల్లిగడ్డలను బాగా ఆరబెట్టి సంచులకు నింపి క్వింటాల్ 1000 రూపాయలకు కొ నే నాథుడు లేక చాలా అవ్వాన్న పరిస్థితులు ఎదుర్కొంటు న్నామని, వర్షాలకు పంట దెబ్బతిని సరియైన దిగుబడులు రాలేదని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో మే నెల చివరిలో, జూన్ నెల చివరిలో రెండు అదనులుగా మైదుకూరు నియోజకవర్గం, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజక వర్గాలలో 5000 ఎకరాలకు పైబడి ఉల్లి పంటను వేయడం జరిగిందని, మే నెల చివరిలో వేసిన పంట మంచి దిగబడి తో పాటు, మంచి ధర 3000 - 3,500 దక్కడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు పోను అదనంగా రావడం జరిగిందని దీనితో రైతులు చాలా సంతోషపడ్డారని ఈ సంతోషం చాలా రోజులు నిలవలేదని జూన్ నెల చివరిలో వేసిన ఉల్లి పంట వర్షాలకు దెబ్బతిని సరైన దిగుబడి రాక, దానికి తోడు ఏకకాలంలో క్వింటాల్ 1000 రూపాయలకు ధర పడిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి విదేశీ ఎక్స్పోర్టు నిషేధాన్ని వెంటనే ఎత్తి వేయించాలని, ప్రభు త్వం నేరుగా మార్కెట్ ద్వారా క్వింటాల్ 2500 రూపాయలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని అలా చేసినప్పుడే రైతులను ఈ ప్రభుత్వం ఆదుకున్నట్లు అవుతుందని ఎకరానికి 80 వేల నుండి ఒక లక్ష రూపాయలు సాగు ఖర్చు అవుతున్నదని ఎకరానికి 20 కింటాల నుండి 30 క్వింటాళ్ల వరకే దిగుబడి రావడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని కావున ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధి .కారులు, మంత్రులు వెంటనే స్పందించి ఉల్లి రైతులను ఆదు కునే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, మైదుకూరు రైతు సంఘం నాయకులు ఎన్ సుబ్బారెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, రైతులు కొట్టే రామ్మోహన్, కుర్ర సుబ్బరాయుడు, భూమిరెడ్డి పెద్దల రెడ్డి గారి వెంకటరమణ, శ్రీనివాసులు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను కాపాడడం మానవత్వాన్ని జాగృతం చేయడమే

విశాలాంధ్ర - చెన్నూరు : మండల పరిధిలోని బీరం పాఠశాల ఆవరణలో ఆదివారం నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ నవీన్ ప్రసాద్ (నవీన్ న్యూరో కేర్ ,కడప) మరియు డాక్టర్ నవీన్ కుమార్ (సిఎంసి,వెల్లూరు) ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 1000 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆరోగ్యపరమైన సందేహలను వైద్యులను అడిగి నివృత్తి చేసుకున్నారు.డాక్టర్లు విద్యార్థులందరికీ సిపిర్ మీద శిక్షణ ఇచ్చారు.గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో చేసే హృదయ శ్వాస కోసం పునర్జీవం (సిపిర్)పైన అవగాహన కల్పించి,అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు వచ్చినప్పుడు వారికి ఎలా సిపిర్ చేయాలో వివరించి చూపించారు.బీరం విద్యాసంస్థల కరస్పాండెంట్ మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను కాపాడడం మాన వత్వాన్ని జాగృతం చేయడమే నని పేర్కొన్నారు.ఈరోజు ఇక్కడికి విచ్చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యానికి మంచి సలహాలు సూచనలు అందించి మరియు సిపిఆర్ పైన విద్యా ర్థులకు అవగాహన కల్పించ డం అనేది సమాజ సంక్షేమా నికి అమూల్య మైనదని డాక్టర్లను అభినందిం చారు. దీనిని విద్యార్థులు ఆద ర్శంగా తీసుకోవాలని తెలి పారు. అలాగే విద్యా మరియు ఆరోగ్య సంరక్షణ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఒక తరగతి లాంటిదని, ఈరోజు విద్యార్థులు నేర్చుకున్న సీపీఆర్ వంటి నైపుణ్యాలు, అత్యవసర పరిస్థితు ల్లో ఎవరికైనా అందించవచ్చున్నారు. అదేవిధంగా ఆరోగ్య సంరక్షణ పైన ప్రేరణ కలిగి ఎంతో మంది భవిష్యత్తులో మా బీరం విద్యాసంస్థల నుండి డాక్టర్లు తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల చైర్ పర్సన్ బీరం సరస్వతమ్మ, బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు సహకారం అందించారు. అదనంగా జూనియర్ డాక్టర్లు రమణి మరియు మేరీ విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలో నేర్చుకునే శిక్షణలో సహాయం అందించారు.

వైభవంగా ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్ట

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని శ్రీభుజంగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మండల కొండయ్య కుటుంబ సభ్యుల అధ్వర్యంలో నూతనంగా ధ్వజస్థంభ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట వేదపండితుల అధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. ధ్వజస్థంభ ప్రతిష్ట కు స్వామి వారి కళ్యాణోత్సవానికి కావలసిన వస్తువులు, పూజా సామాగ్రిని కొండయ్య కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయం లోనికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాలు మండల కొండయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ మాజీ చైర్మన్ మండల ప్రవీణ్ కుమార్, అర్చకులు బోయల కుంట్ల పవన్ కుమార్ శర్మ, యోగేశ్వరశర్మ భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

రైతుల కళ్ళలో ఆనందం చూడడమే లక్ష్యం : ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని కన్నెలవాగు చెరువు ఆయకట్టు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కన్నెల వాగు చెరువుకు నీరం అందించామని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కన్నెలవాగు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు గంగ కాలువ ద్వారా కన్నెల వాగు చెరువుకు నీరు నింపి 25 సంవత్సరాల చరిత్రను తిరగరాసినట్లు పేర్కొన్నారు.మండల నాయకులు, రైతులతో కలిసి చెరువు వద్దకు చేరుకుని తెలుగుగంగ కాలువ నుండి చెరువులోకి నీరు వెళుతున్న కాలువ కట్టను నీటి ప్రవాహన్ని పరిశీలించారు. చెరువు దాదాపు పూర్తిగా నిండడంతో త్వరలోనే చెరువు ఆయ కట్టు రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. కన్నెల వాగు చెరువు నిండడంతో కూనవారిపల్లె, పత్తూరు, రావుల పల్లె, దుంపలగట్టు, కొత్తపేట తదితర పంచాయతీల పరిధిలో భూగర్భ జలాలు బాగా పెరిగినట్లు తెలిసిందన్నారు. ప్రతి ఏడాది నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు చెరువులకు నీటిని నింపి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఖాజీపేట మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, గుర్రంపాటి హరినాథ్ రెడ్డి, కొత్తపేట బుజ్జిరెడ్డి, నెల్లూరప్ప యాదవ్, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి దాసరి శ్రీనివాసులు, బత్తల శివ, రెడ్యం రవీంద్రారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, హబీబ్, జలీల్, రామసుబ్బయ్య, పుల్లయ్యానాయుడు, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తాం

అన్ని పాఠశాలలలో ఒక పిరియడ్ క్రీడకు కేటాయించేందుకు చర్యలు
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: ప్రైవేటు పాఠశాలల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఉమేష్ చంద్ర కళ్యాణ మండపం లో అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాం డెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా కూడా ప్రభుత్వ పాఠశాలలకు పోటీగా ప్రైవేటు పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వానికి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఒక కన్నుగా ఉంటాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా ముందుకెళ్తుందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు తమ దృష్టికి వచ్చాయో వాటన్నిటిని న్యాయపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తూ ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలు కూడా పేద విద్యార్థులను ఆదరించాలని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలో చదివి ఉన్నత స్థితికి ఎదిగారని, మంచి స్థానాలలో ఉన్నారని అన్నారు. న్యాయపరమైన సమస్యలను పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకునేందుకు దోహదపడతామని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల బస్సుల పై డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులు మానసికంగానే కాకుండా శారీర ధృఢత్వానికి అన్ని పాఠశాలలకు ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నామని, అది పాఠశాలలో ఒక పీరియడ్ క్రీడకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. కడప ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు, క్యాటగిరి వైజ్ విభజించి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తామన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉస్మా ప్రెసిడెంట్ జి. శ్రీనివాసులరెడ్డి, సెక్రెటరీ టి. రమేష్ రెడ్డి, బీరం విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వివేకానంద రెడ్డి, ఏపీపీఎస్ఎ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం రాజు, ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాణా సంచా విక్రయించే కేంద్రాలకు లైసెన్స్ ఉండాలి : డీఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: దీపావళి బాణాసంచా తయారీ కేంద్రా లు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. విక్రయదారులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల యజమానులు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశం చి బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణాసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోడౌన్ లను సందర్శించి లైసెన్స్ లు తనిఖీ చేయాలన్నారు. భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నా యా లేదా పరిశీలించాల న్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధ నలను పాటించని ఎడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర- సంబేపల్లి : రాయచోటి నియోజకవర్గం , సంబేపల్లి మండలం రైతుకుంట గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శనివారం నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది లబ్ది పొందాలన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,టిడిపి సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ఉపయోగాలు ,తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పొందడం వల్ల 5 లక్షల రూపాయల ప్రమాద బీమా మరియు కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అలాగే కార్యకర్త లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే అటువంటి వారి చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది ఇంకా మరెన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ యువ నాయకులు మౌర్య రెడ్డి, టిడిపి మండల నాయకులు నాగేశ్వరరావు నాయుడు మరియు మల్లు నర్సారెడ్డి బిజెపి నాయకులు రేపన శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ సింగమల్ల శివప్రసాద్ రెడ్డి మండిపల్లి సిద్దారెడ్డి రంగారెడ్డి అశోక్ ,నరసింహానాయుడు ఖాదర భాష టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

(మొదటి పేజీ తరువాయి) పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

గృహప్రవేశ వేడుకల్లో: రాయచోటి పట్టణంలోని తిరుపతినాడు కాలనీలో ఉన్న చంద్రశేఖర్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ట్రాన్కో లో పనిచేస్తున్న చంద్రశేఖర్ గత ఎన్నో సంవత్సరాలుగా తనకు పరిచయ ముందని నేడు చంద్రశేఖర్ నూతన గృహాన్ని నిర్మించి గృహప్రవేశానికి ఆహ్వానించడం చాలా సంతో షంగా ఉందన్నారు. రాబోయే రోజులలో చంద్రశేఖర్ మరింత పైస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నామకరణం వేడుకలలో: రాయచోటి పట్టణం, ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రముఖ వ్యక్తి ఆదినారాయణ రెడ్డి మనుమడి నామకరణం వేడుకలలో ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు పూల బొకేలతో ఘనంగా ఆహ్వానించారు.

వివాహ వేడుకలలో: రాయచోటి పట్టణంలోని టి.సుండుపల్లి రోడ్డు నందు ఉన్న అఫ్జల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం తన అభిమాని వివాహ వేడుకలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటకు మంత్రి శుభాకాంక్షలు, తెలియజేశా రు. మంత్రివర్యులకు పెండ్లి వారు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: ఆదివారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు 10 నూతన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో మరిన్ని నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి ప్రజలకు సులభతరమైన రవా ణా సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరుగు తుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమయిందని రాబోయే రోజులలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు బెలూన్లతో అలంకరించిన 10 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 99 సంవత్సరాలు పూర్తిచేసుకొని 100 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఖండ కార్యవాహ చరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో సుమారు 150 మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలచేత పథ సంచలన్ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాలకు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త లు యూనిఫామ్ ధరించి కర్ర చేతపట్టుకొని పట్టణంలోని శ్రీ వెంగమాంబ స్కూల్ నుంచి ప్రారంభమై గాంధీబొమ్మ సర్కిల్, గవర్న మెంట్ జూనియర్ కాలేజీ వరకు సార్వజనిక ఉత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్ కుమార్, జగ్గయ్యపేటకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిందూ చైతన్య వేదిక అధ్యక్షుడు పిన్నం వెంగళరావు హాజరయ్యారు. ఈసందర్భంగా పిన్నం వెంగళరావు మాట్లాడుతూ... 1925 సంవత్సరంలో నాగపూర్ లో కేవలం ఐదు మందితో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేడు 60 వేల శాఖలతో 60 లక్షల మంది సభ్యులతో సమాజసేవలో నిమగ్నమై ఉందన్నారు. వెంగళరావు ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.

జేఎన్టీయూ యూనివర్సిటీ కబడ్డీ టీంకు మిట్స్ విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ మూడవ సంవత్సరం - ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న పి.ఇంధు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న జె.జయశ్రీ లు జె.యెన్.టి.యు యూనివర్సిటీ కబడ్డీ టీంకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఎంపికలు చిత్తూర్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగినట్లు, ప్రతిభ కనపరచిన పి.ఇంధు,జె.జయశ్రీ లు యూనివర్సిటీ కబడ్డీ టీంకు ఎంపిక అయినట్లు వీరు, తమిళనాడులోని కారైకుడిలోని అల గప్పా విశ్వవిద్యాలయంలో జరుగు ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో యూనివర్సిటీ తరుపున ఆడతారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిలను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు,విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-మదనపల్లె: ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ వరకు జరుగుతున్న తరుణంలో ఆదివారం మదనపల్లి పట్టణంలో ఎస్టీయూ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చినటువంటి హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు కేవలం రూ.52 మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెరి గిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.2500 కు పెంచాలన్నారు. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి వినయ్, సహాయ కార్యదర్శి భాను ప్రసాద్, ఇలాహి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కార్తీక్, షారుక్, పట్టణ నాయకులు హర్షనవదీప్ తదితరులు పాల్గొన్నారు.

భార్య, అత్తమామలు, పోలీసుల నుంచి ప్రాణహాని : రక్షణ కోసం వికలాంగుడి వేడుకోలు

విశాలాంధ్ర- మదనపల్లె : కట్టుకున్న భార్య, అత్తమామల నుంచే కాకుండా న్యాయం కోసం వెళ్ళిన పోలీసుల నుంచి కూడా తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ రేషన్ డీలర్‌గా ఉంటున్న ఓ వికలాంగుడు వేడుకుంటు న్నాడు. ఆదివారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఆయన తన గోడును వెల్లబోసుకున్నాడు. బాధితుడు మాట్లాడుతూ బీ.కొత్త కోట మండల కేంద్రానికి చెందిన దేరంగుల వేమ నారాయణ కుమారుడు దేరంగుల నాగరాజు అనే నేను వికలాంగుడను. రేషన్ డీలర్ గా జీవనం కొనసాగిస్తున్నానని, 12 ఏళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన భాస్కర్ శాంతమ్మల కుమార్తె శోభాను వివాహం చేసుకున్నానన్నారు. నాకు ఇద్దరు పిల్లలని, రెండేళ్ల క్రితం అత్తమామలు కర్ణాటక నుంచి అక్రమ మద్యం తీసుకొస్తూ విక్రయిస్తూ పోలీసులకు పట్టుపడ్డారన్నారు. ఈ క్రమంలో పోలీసుల నుంచి విడిపించు కోవడానికి భార్య శాంత తనకు తెలియకుండా ఇంట్లోంచి లక్ష రూపాయలు తీసుకెళ్లి వారికి ఇచ్చేసిందన్నారు. ఈ విషయమై ప్రశ్నించిన తనతో గొడవపడి పుట్టింటికి వెళ్ళిపోయిందని, అప్పటినుంచి కక్ష పెంచుకొన్న భార్య, అత్తమామలు, బావమరుదులు చందు, పవన్ లు నాపైన, మా నాన్న పైన దాడి చేసి తీవ్రంగా కొట్టి హింసించారన్నారు. రక్షణ కోసం బి. కొత్తకోట పోలీసులను ఆశ్రయిస్తే తనకు రక్షణ కల్పించకపోగా భార్య అత్తమామలు అక్రమంగా తనపైన ఇచ్చిన ఫిర్యాదు తో వరకట్న వేధింపులు కేసు పెట్టి వేధిస్తున్నారని వాపోయాడు. న్యాయం చేయాలని డీఎస్పీ, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు స్పందించి వికలాంగుడినైన నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించి తగు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండల యూటీఎఫ్ నూతన కార్య వర్గం ఎన్నిక ఏకగ్రీవం అయి నట్లుయుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షులు ఎస్. శివారెడ్డి తెలి పారు. ఆయన మీడి యాతో మాట్లా డుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంతో పాటు విద్యా రంగ అభివృద్ధికి ఎనలేని సేవ చేసిందన్నారు. పీలేరు యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా జి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. వేణు గోపాల్ కుమార్ రాజా, గౌరవ అధ్యక్షులుగా అంజి రెడ్డి, సహాధ్య క్షులుగా మస్తాన్, నాగరత్నమ్మ, జిల్లా కార్యదర్శులు గా ఎస్. శివారెడ్డి, అక్రం బాష, అలివేలు, విశ్వనాథరెడ్డి, నర్సిం బేగం, రమణయ్య, సుధాకర్, మండల కౌన్సిలర్ గా కె.విజయ్ కుమార్, సిద్ధప్ప, గోపాల్ రెడ్డి, భాస్కర్, సుధాకర్, మునిరెడ్డి, సుబ్రమణ్యం, రహంతుల్లా, రమ ణయ్య, సుబ్రమణ్యం, హరినాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ బాష, ఆర్థిక కార్యదర్శి చంద్రశేఖర్, తిరుపతి జిల్లా రాష్ట్ర కార్యదర్శి సదా శివారెడ్డి, నాయకులు అక్రం బాష, ఈశ్వర మహేంద్ర,' రాధాకృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమలు

విశాలాంధ్ర- పీలేరు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమలను ముందుకు తీసుకొని వెళ్ళనున్నట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ వి.రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ పీలేరు నెలవారి సమీక్ష సమావేశం పీలేరు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గత నెలలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఉపా ధ్యాయ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం జయప్రదం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపామన్నారు. సభ్యులు మాట్లాడుతూ మానవతా సంస్థ తరఫున పీలేరులో ప్రతి నెల ఏదో ఒక వినూత్న సేవా కార్యక్రమం నిర్వహించాలని అబి ప్రాయాన్ని తెలియజేశారు. పీలేరులోని అనాధలకు వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అనాధాశ్రమం లోని చిన్న పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేయుటకు నిశ్చయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం,కోశాధికారి జగన్మోహన్, కార్యదర్శి బి.వి.సురేష్,కో చైర్మన్ ఆర్ కృష్ణమూర్తి, కన్వీనర్ వై. వెంకట రమణ సభ్యులు ఎం నాగరాజవై రామకృష్ణ, ఎస్ మహమ్మద్ షఫీ,ఖలీల్ భాషా అక్రమ్ భాష, రహత్ బాద్షా,వృద్ధాశ్రమ నిర్వా హకురాలు విజయకుమారి, రాయ ఆనంద,పెంజూరి,అశోక్, పోతంశెట్టి రమేష్ సుధాకర్ బాబు రహత్ బాషా జి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు. మానవత సంస్థకు తమ వంతు విరాళం గా రూ.5000 వంతున అందజేసిన డాక్టర్ సి చంద్రయ్య,చైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యం వారికి మానవత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్త క్రికెట్లో మదనపల్లె పేరు మార్మోగాలి

విశాలాంధ్ర- మదనపల్లె : రాష్ట్ర క్రికెట్‌లో మదనపల్లె పేరు మార్మోగాలని మదనపల్లె సీనియర్ క్రికెటర్లు పేర్కొ న్నారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కేఎస్ఎస్బి క్రికెట్ క్లబ్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు భవిష్యత్ క్రికెట్ క్రీడాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా మదనపల్లెలో అసాధారణ క్రికెట్ ఆడే క్రీడాకారులు ఉన్నారని కానీ వారిని ప్రోత్సహించే వారు లేక నియోజకవర్గ స్థాయిలోనే మిగిలిపోయారన్నారు.ప్రస్తుతం కె ఎస్ ఎస్ బి క్రికెట్ క్లబ్ భవిష్యత్తు క్రీడాకారులు ప్రోత్సహించడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. వీరికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, సహాయ సహకారాలు అందిస్తామని సీనియర్ క్రీడాకారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , ఆంధ్రప్రదేశ్ సీనియర్ క్రికెటర్లు సిరాజ్, పియాజ్ అహమ్మద్, ప్రసాద్ రెడ్డి, నూర్ అహమ్మద్, రంజి క్రీడాకారుడు షోయబ్ అహమ్మద్, హరిప్రసాద్, కోచ్ జనార్ధన్, చంద్రశేఖర్, ఆబోద్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన ధాత్రి ఫౌండేషన్

విశాలాంధ్ర - గుర్రం కొండ : గురుకుల పాఠ శాలలో ధాత్రి ఫౌండేషన్ ద్వారా 250 మంది విద్యార్థినులకు ఎగ్జామి నేషన్ పాడ్స్, జామెట్రీ బాక్స్ లు, పెన్నులు, పెన్సిల్లు, మరి పదవ తరగతి 35 మంది విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించారు. వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ టి వి రమణ,రీడర్స్ వచ్చింద సంస్థ ఫౌండర్.ఐలా ఈశ్వరయ్య ద్వారా విద్యార్థులు అందరికీ మోటివేషనల్ క్లాస్‌ని నిర్వహించారు. విద్యార్థులకు ధాత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ కృషి ఎనలేనీదని డాక్టర్ స్వాతి చక్రపాణి లని ప్రశంసించారు... ఈ కార్యక్రమంలో రమణ, ఐలా ఈశ్వరయ్య,కో ఆర్డినేటర్ శంక రయ్య ,టీచర్ రమణ, స్వాతి,చక్రపాణిలు పాల్గొన్నారు.

పీలేరు ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బలసా వేణుగోపాల్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర- పీలేరు : స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పీలేరు ఆర్యవైశ్యులందరూ సమావేశమై పీలేరు నూతన అధ్య క్షుడిగా బలసా వేణుగోపాల్ నీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు పీలేరు ఆర్యవైశ్యులు అందరికీ ఋణపడి ఉంటామని తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కరానికి తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కూన సత్యం, మల్లికార్జున,గణపతి, సుధీర్, బాలాంజనేయులు, రాజేష్ (వెంకటరమణ హార్డ్ వెర్స్),ఎర్రయ్య శెట్టి, అరవింద్ బాబు,పామిడి జయచంద్ర,సత్య,తులసి కృష్ణ, పాల్గొన్నారు.

బాస్ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా మంద సీతాపతి

విశాలాంధ్ర-పీలేరు: భారతీయ అంబేద్కర్ సేన పుంగనూరు నియోజక వర్గ ఇంచార్జ్‌గా మంద సీతాపతిని నియమిస్తున్నట్లు భారతీయ అంబే ద్కర్ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ పీలేరు కు చెందిన పాల కుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివా సులు మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కన్వీనర్ యు. గణపతి సూచన మేరకు మంద సీతాపతి నియమించడం జరిగిందని, బహుజన వర్గాల సమస్యలపై అనునిత్యం భారతీయ అంబేద్కర్ సేన పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడి వారికి తోడ్పాటు ఇస్తుం దని వీరు తెలిపారు.నియోజకవర్గం ఇంచార్జ్‌గా ఎన్నికైన మంద సీతాపతి మాట్లాడుతూ మాట్లా డుతూ భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆశయ సాధన కోసం బాస్ సంస్థను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఉద్యోగులకు సరెండర్ లీవులు, ఏపీజీఎల్ ఐ,జిపిఎఫ్‌లు ఇచ్చి ఆదుకోండి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఏపీజేఎల్ఐ లోన్లు, జిపిఎఫ్ బకాయిలను ప్రభుత్వం స్పందించి విడుదల చేయాలని ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు ఉద్యోగుల సంఘం మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉద్యోగుల పట్ల స్పందించి దీపావళి ఈనెల 31వ తేదీన బకాయిలు విడుదల చేయాలన్నారు.ఉద్యోగులకు జీతం తప్ప వారికి వచ్చే రాయితీలు కూడా పూర్తిగా రాలేదని వాపోతున్నారు. దీపావళి ముందే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబుర్ అందిస్తుందని అనే ఆశాభావంతో ఉద్యోగ సంఘాలున్నాయి. పెం డింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఏపీజీలై లోన్లు జిపిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.

దౌర్జన్యం చేస్తున్నారని నిరసన

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలోని కాప్పల్లి పంచాయతి అజ్జమరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రవణమ్మ , చలపతి, పద్మావతి అనే రైతులకు కాప్పల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 1/3 నందు 0.12 సెంట్లు, అలాగే 1/18 నందు 0.12 సెంట్లు , 173/2 నందు 2.97 సెంట్లు భూమి తమ ముగ్గురు రైతులకు భూమి కలదని అన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన అగ్ర కులానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యంగా తమ పొలంలో రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తున్నారని పొలం గట్టుపై నిరసన వ్యక్తం చేశారు. దౌర్జనానికి పాల్పడబోయిన వ్యక్తి అతని పొలానికి రాకపోకలు సాగించడానికి ఇప్పటికే మూడు దారులు ఉన్నకుడా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఈ విషయంపై జిల్లా రెవెన్యూ, జిల్లా పోలీసు అధికారులు స్పదించి తమకు న్యాయం చేయాలని కోరారు.

సేవా భావాన్ని నింపుతున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సేవా భావాన్ని నింపుతున్న సంస్థ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అని లక్కిరెడ్డిపల్లి మండల మానవతా అధ్యక్షుడు ఎస్.ఎం.డి.షఫీ నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక నలంద పాఠశాలలో మానవతా నెల వారి సర్వ సభ్య సమావేశం మానవతా మండల అధ్యక్షుడు షఫీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేర్మెన్ బాల సుబ్రహ్మణ్యం, కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్ లు హాజరయ్యారు. అనంతరం అధ్యక్షుడు షఫీ నాయక్ మాట్లాడుతూ మానవతా మంచి విలువలతో కూడిన స్వచ్ఛంద సేవా సంస్థ అని , ప్రతీ ఒక్కరూ విరివిగా సభ్యత్వాలు చేసి సంస్థకు చేయూతను అందించాలన్నారు.చేర్మెన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నవంబర్ 10 వ తేదీ లోపల మండలంలోని అన్ని పాఠశాలల్లో నైతిక విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నవంబర్ 17 వ తేదీన మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు అర్.శివయ్య, పి.రవిశంకర్, పక్కీరయ్య, గంగయ్య గురుస్వామి, రమణా రావు, విశ్వనాథ్, సాయి చరణ్ యాదవ్, వేణు, రెడ్డయ్య, జయన్న , తదితరులు పాల్గొన్నారు.

వేలాదిమంది భక్తులు తో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవతకి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి,తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అనంతపురం గంగమ్మ దేవత ఆలయంకి భక్తులు తరలి రావడంతో క్యులైన్ లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు.భక్తులకు తాగునీరు ఇబ్బం దులు తప్పలేదు.ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది.ఆలయ చైర్మన్ రెడేయ్య, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా , యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించితీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు :మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లి : రాయచోటి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లి మండలం, రోతుకుంట గ్రామం వంగిమండ్ల వాండ్ల పల్లి నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ....రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉండడంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో నూతనంగా బోరు వేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య వీధిలైట్లు తదితర సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి నాయకులు నాగేశ్వర నాయుడు, మల్లు నరసార రెడ్డి, టీడిపి నాయకులు మండీపల్లి సిద్ధారెడ్డి, ఖాదర్ బాషా, రంగారెడ్డి, రామలింగయ్య , నరసింహనాయుడు, అశోక్ బీజేపీ నాయకులు రిపెన శివప్రసాద్ అధికారులు,

ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాండిచ్చేరి ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ జి ఎన్ నాయుడు

రీజెన్సీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ



విశాలాంధ్ర -రాజంపేట: సేవాగుణంలో దార్శనికుడిగా నిత్యం సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యా ప్రదాతగా ఎంతోమంది నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ.. మరోవైపు వ్యాపార రంగంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ జి ఎన్ నాయుడు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రధానంగా పాండిచ్చేరి రాష్ట్రంలో రీజెన్సీకి సహజ వాయువు సరఫరా అంశం తోపాటు ఇంతవరకు పెండింగ్ వున్న రీజెన్సీకి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సహజ వాయువు సరఫరా అంశం గురించి ముఖ్యమంత్రిని కోరగా తక్షణమే అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అన్ని సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో రీజెన్సీ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ నరాల సత్యేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డిజిపి కుమార్తె వివాహ వేడుకల్లో పరమేష్ యాదవ్

విశాలాంధ్ర- అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు కుమార్తె వివాహం శనివారం హైదరాబాద్ సిటాడెల్ హొటల్స్ అండ్ కన్వెన్షన్ బైవించలో రాజకీయ సినీ ప్రముఖుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో అట్లూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ (బాబ) పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, జెడి లక్ష్మీనారాయణ, ఏబీవీ వెంకటేశ్వరరావు, మరి కొంతమంది రాజకీయ ప్రముఖులతో కొద్దిసేపు పలు రాజకీయఅంశాలపై చర్చించారు.

పొర్లు దండాల మొక్కు తీర్చుకున్న గురుస్వామి సోడి వెంకటేసు యాదవ్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా గెలిస్తే లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి పంచాయతీ గొల్లపల్లి రామాలయం నుంచి గంగమ్మ ఆలయం వరకు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు వస్తానని గతంలో మొక్కుకోవడం జరిగిందని గురుస్వామి సోడి వెంకటేష్ యాదవ్ తెలిపారు.దీంతో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో రామాలయం నుంచి గంగమ్మ గుడి వరకు గురుస్వామి వెంకటేశు యాదవ్ పొర్లు దండాలతో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు బాణ సంచాలతో, కోలాటాలు, సన్నాయి వాయిద్యాలతో గంగమ్మ గుడి వరకు వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిస్తే పొర్లు దండాలతో గొల్లపల్లి రామాలయం నుంచి గంగమ్మ గుడి వరకు వస్తానని అమ్మవారికి మొక్కుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. సోడి వెంకటేశు పొర్లు దండాలతో గంగమ్మ చెంతకు రావడం గంగమ్మ తల్లి ఆయనను ఆశీర్వదించాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు తనమీద ఎంతో ప్రేమ, అభిమానంతో నన్ను గెలిపించారని రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకులు యనమల మదన్ మోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, టి.ఎన్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర, చెల్లు గంగరాజు, యాగంటి సుధీర్, చెల్లు శ్రీనివాసులు యదవ్, విశ్వనాధ రాయల్, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, కొండయ్య, రెడ్డి శేఖర్ యాదవ్, బోసు యాదవ్, మూగి వెంకటరమణ, మాండ్ల రామాంజనేయులు,దండేశ్రీనివాసులు, మండిపల్లి అభిమానులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శామ్యూల్ డేవిడ్ రాజ్



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టి.శామ్యూల్ డేవిడ్ రాజ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తనదైన ప్రణాళికలతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు పాల్గొన్నారు.

కబ్జా గురైన కాలనీ దారి పరిష్కరించిన ఎమ్మెల్యే షాజహాన్ బాష

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండలం, కొండామర్రి పల్లి పంచా యతీ ఇసుక నూతపల్లి గ్రామంలో గమ్ ఫ్యాక్టరీ సమీపంలోని రోడ్డును అక్రమార్కులు ఆక్రమించుకుని కబ్జా చేయడంతో గ్రామస్థు లు దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ దారి సమస్యను గ్రామస్థులు శనివారం ఎమ్మెల్యే షాజహాన్ భాష దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ, ఎంపీడీ వో, పంచాయతీ సెక్రెటరీ, పోలీసు అధికారులతో కలిసి శనివారం రాత్రి దారి సమస్య ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు. దారిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అధేశించారు. వెంటనే కాలనీకి రోడ్డు వేయాలని స్థానిక టీడిపి నాయకులు జయరాం యాదవ్, వెంకటరమణ యాదవ్, కృష్ణమూర్తి లను ఆదేశించారు. దీంతో నాయకులు ఆదివారం జెసిబి పెట్టి కాలనీ కి రోడ్డు వేశారు. ఎన్నో ఏళ్లుగా సమస్య గా ఉన్న దారి ఏర్పాటు కావడంతో కాలనీ ప్రజలు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా 20వ మహా సభలను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య కడప జిల్లా 20వ మహాసభలను నవంబర్ 16,17,18న జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలకు స్వాగతం పలుకుతున్నాయని ప్రధానంగా ఉన్నత విద్యాకు సంబంధించి రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్న బకాయిలు 75% విడుదల చేయకపోవడం వల్ల ఓ పక్క కళాశాల యాజమాన్యాల నుండి ఫీజులు చెల్లించాలని ఫీజుల ఒత్తిడి భారం అధికంగా ఉన్నదని, మరో వైపు పూర్తి చేసుకున్న కోర్సులకు సంబంధించి డబ్బులు చెల్లించలేక సర్టిఫికెట్లను కళాశాలలోనే వదిలేసి విద్యార్థులు అర్థంగాని అయోమయ స్థితిలో ఉన్నారని, కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్నటువంటి రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, అదే విధంగా ప్రైవేట్ కళాశాలలో పీజీ చదువుతున్న విద్యార్థులకు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని అదేవిధంగా ప్రైవేట్ కళాశాలలో పీజీ చదువుతున్న విద్యార్థులకు రియంబర్స్‌మెంట్ కల్పించాలని గతంలో 77జీఓ తీసుకొని వచ్చి విద్యార్థులకు అందించకపోవడం వల్ల 10లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని తద్వార డిగ్రీ మరియు పీజీ కోర్సుల్లో విద్యార్థుల సంఖ్య మరియు నాణ్యత ప్రమాణాలు పడిపోయాయని వెంటనే ప్రభుత్వం గుర్తించి జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలని అన్నారు. అదేవిధంగా ఇంటర్, పాఠశాల విద్యకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గృహాలకు సంబంధించిన సొంత భవణాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా 20వ మహాసభలు నవంబర్ 16, 17, 18వ తేదీల్లో కడప నగరంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు హాజరై విద్యారంగ సమస్యలపైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు వేదిక కానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, వాసు, రాహుల్, మౌనిష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉల్లి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మార్కెట్ యార్డు ప్లాట్‌ఫారాలపై తిప్పలూరు, సుంకేసుల, కోడూరు గ్రామాల రైతులు ఆరబోసుకున్న ఉల్లి గడ్డలను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతినిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన అరకొర దిగుబడి రంగు మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వారు గుర్తుచేశారు. గత పదిరోజుల క్రితం టన్ను ఉల్లి గడ్డల ధర రూ.35వేలు ఉండగా ప్రస్తుతం ధర అమాంతం తగ్గి రూ.10వేల నుండి రూ.15వేలు మాత్రమే ఉందని వివరించారు. పంట వర్షాలకు తడిసి రంగు మారడం, గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకు పోయారని వారు ఆందోళన వ్యక్తంచేశారు. రైతులకు అవసరమైన మేరకు శీతల గిడ్డంగులను నిర్మించాలని కోరారు. రైతులకు ఎకరాకు రూ.25 వేలు పెట్టుబడి సాయం కింద అందించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలోపరిశీలన జరిపి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు వాస్తవాలను ప్రభుత్వానికి నివేదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు శివ, రామాంజనేయరెడ్డి, గొర్రె ఓబయ్య, మల్లారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం పాత రాయచోటిలో గంజాయి అమ్ముతున్న జమాల్ బాషాను ఆదివారం అరెస్టు చేసి అతని వద్ద కొంత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు రాయచోటి డిఎస్పి తెలిపారు. మరి కొంతమంది ఉన్నారని వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లాలో గంజాయి అరికట్టడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా చేయడానికి తమ శాఖ ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. గంజాయి ఎవరు సేవిస్తున్నారు వారిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. త్వరలో గంజాయి సేవిస్తున్న వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని డీఎస్పీ తెలిపారు.

మిట్స్‌లో సర్టిఫికెట్ కోర్స్ ఆన్‌లైన్ పరీక్ష

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్ష లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు కళాశాల ప్రాంగణం లో నిర్వహించా రని, ఈ ఆన్లైన్ పరీక్షకు 3,812 మంది నమోదు చేసుకోగా 3,734 మంది మూడు రోజుల పాటు హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్స్ లో ఆన్లైన్ పరీక్షల ను నెక్ట్ వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్ష ల లో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా..

స్కిల్ హబ్ శిక్షణ..ఉపాధి అకాశాలు

కడప ఐటిఐలో 300 మందికి శిక్షణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువత వివిధ కోర్సుల్లో శిక్షణ పొంది, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌లో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన క్రింద వివిధ కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్న (ఎన్.ఎస్.డి.సి), ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్.ఎస్ డిసి) సంయుక్తంగా స్కిల్ హబ్ లను నిర్వహిస్తున్నాయి. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కిల్ హబ్ ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తుండగా, ఆ నిధులతో ఏ.పి.ఎస్. ఎస్.డి.సి స్కిల్ హబ్ లకు మౌళిక సదుపాయాలు కల్పిస్తోంది. స్కిల్ హబ్ సెంటర్ ను ఆధునాతనంగా ఏర్పాటు చేయడంతో పాటు మిషనరి, ఫర్నీచర్, విద్యార్థులకు ల్యాప్ టాప్స్ తదితర మౌళిక సదుపాయాలు కల్పించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ముఖ్య ఉద్దేశ్యం 18 సంవత్సరాల పైబడి వయస్సున్న డ్రాప్ ఔట్, 10వ తరగతి, ఇంటర్మిడియేట్ విద్యార్థులకు స్కిల్ హబ్ లో ఉపాధి కల్పించే వివిధ కోర్సుల్లో శిక్షణల గంటల ను బట్టి మూడు నెలల పాటు శిక్షణ ఇస్తారు. డెటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్ సొల్యూషన్, పైప్ పిట్టర్, ప్లంబర్, డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ (కంప్యూటర్ కోర్సు) తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. వీరికి శిక్షణ ముగిసిన వెంటనే ఉపాధి అవకాశాలు కూడ కల్పిస్తారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం వారికి సర్టిఫికెట్స్ అందజేస్తారు. ఈ సర్టిఫికెట్స్ ద్వారా పరిశ్ర మల్లో ఉపాధి అవకాశాలు కూడ పొందవచ్చు. కడప జిల్లాలోని కడప, పులివెం దుల, చక్రాయపేట, వేముల ప్రభుత్వ ఐ.టి.ఐలలో స్కిల్ హబ్ కేంద్రాల ను 2022 లో ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంకు సంవత్సరానికి బ్యాచ్ ల వారిగా 240 మందికి శిక్షణ ఇచ్చే విధంగా ఎన్.ఎస్.డి.సి టార్గెట్ విధించింది. ఒక్కో కోర్సుకు 30 మంది చొప్పున శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందే నిరుద్యోగ యువతకు అసరమయ్యే ల్యాప్ టాప్‌లు, రా మెటీరియల్, శిక్షణ అవసరమయ్యే సదుపాయాలు కల్పిస్తారు. అలాగే శిక్షణ ఇచ్చేందుకు ఒక్కో

కోర్సుకు శిక్షణ ఇచ్చేందుకు ఒక కో -ఆర్డినేటర్,ఒక ట్రైనర్ వుంటారు. ఒక సెంటర్ కు ఒక్క కో-ఆర్డినేటర్, ఎన్ని ఎన్ని కోర్సులు వుంటే అంత మంది ట్రైనర్స్ ను నియమిస్తారు. కడప ఐ.టి.ఐలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో 2022లో 60 మందికి, 2023లో 210 మందికి 7 బ్యాచ్ లలో శిక్షణ ఇచ్చారు. 2024 సంవత్సరంకు సంబంధించి నవంబరు నెలలో టార్గెట్ ఇస్తారు.మొత్తంగా ఇప్పటి వరకు కడప ఐ.టి.ఐలో 300 మంది శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందారు. 2023 సంవత్సరంలో ఇచ్చిన టార్గె ట్ పూర్తి చేసిన కడప ఐ.టి.ఐ, 2024కు సంబంధించి నవంబరులో ఇవ్వనున్న టార్గెట్‌ను పూర్తి చేసేందుకు సన్నద్ధం అవుతోంది. ప్రభుత్వ ఐ.టి.ఐ అసిస్టెంట్ డైరెక్టర్ (డి.ఎల్.టి.సి ఐ.టిఐ) కె రత్నరాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వరం స్కిల్ హబ్ అన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉపాధి పొందిన వారు ఆయా సంస్థల్లో విధులు నిర్వహిస్తూ వృత్తి పరంగా తమ స్కిల్ పెంచు కోవడం ద్వార ఇంకా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. నిరుద్యోగ యువత తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా స్కిల్ హబ్ లో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.